



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 3 | ఆదివారం 19 జనవరి 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 3 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 19 SUNDAY JANUARY 2025 PAGES : 8 Rs :2-00




### చెత్త రవాణా వాహనం ప్రారంభించి...

## స్వయంగా నడిపిన పవన్ కళ్యాణ్...

**నంబూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గ్రామంలోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం పరిశీలన 35 మంది పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం**

అమరావతి: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇవాళ గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరు గ్రామంలో 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కేంద్రాన్ని పరిశీలించారు. చెత్త సేకరణ, నిర్వహణ, సంపద సృష్టి తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ స్థాయిలో చెత్త సేకరణకు ఏర్పాటు చేసిన వాహనాలను పవన్ కళ్యాణ్ ప్రారంభించి స్వయంగా నడిపారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమ ప్రారంభోత్సవంలో భాగంగా మొదటి విడతగా గ్రామ స్థాయిలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన చెత్తను తొలగించారు. శనివారం నాడు రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ప్రతి నెల మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించాలనిముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం తెలిసిందే. ఈ క్రమంలో నంబూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్,



3వ పేజీలో

### స్టీల్ ప్లాంట్‌కు నిధులు వచ్చాయి...

## ఇక చేయాల్సింది ఇదే!: మాజీ జేడీ లక్ష్మీనారాయణ



అమరావతి: వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం ప్యాకేజీ ప్రకటించడం పట్ల సీబీఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ స్పందించారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి రూ.11,440 కోట్లతో ఉద్దీపన ప్యాకేజీ ప్రకటించినందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి, కేంద్ర ఉక్కు శాఖ సహాయమంత్రి శ్రీనివాసవర్మలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని... అదే సమయంలో విశాఖ ఉక్కును కాపాడేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన ప్రయత్నాలు అభినందనీయమని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. "స్టీల్ ప్లాంట్ కు నిధులు వచ్చాయి. ఇక రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఎన్ఐఎల్-విశాఖ స్టీల్ ప్లాంట్) యాజమాన్యం, కార్యనిర్వాహక అధికారులు, కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పరిశ్రమ అభ్యున్నతికి కృషి చేయాలి. వృత్తిగత నిబద్ధతను చాటుతూ, ఉక్కు పరిశ్రమను పూర్తిస్థాయి సామర్థ్యంతో పరుగులు తీయించాలి. అయితే దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా... విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేయడం, లేదా, విశాఖ ఉక్కు పరిశ్రమకు ప్రత్యేకంగా గనులు కేటాయించడం వల్లనే సత్ఫలితాలు వస్తాయి" అని లక్ష్మీనారాయణ వివరించారు.



## ఎన్టీఆర్ ఒక పేరు కాదు.. ప్రభంజనం: చంద్రబాబు

**నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపారన్న బాబు**

అమరావతి: టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా చంద్రబాబు స్పందిస్తూ... నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసింది ఎన్టీఆరే అని చెప్పారు. బడుగు, బలహీనవర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది అని కొనియాడారు. స్త్రీలకు సాధికారతను ఇచ్చిన సంస్కర్త అని అన్నారు. స్వర్గీయ తారక రామరావు వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుడి స్మృతికి నివాళి అర్పిద్దామని చెప్పారు. మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ... ఎన్టీఆర్ ఒక పేరు కాదు, ఒక ప్రభంజనం అని అన్నారు. ఎన్టీఆర్ ఒక సంచలనం, తెలుగువాడి విశ్వరూపం అని చెప్పారు. వెండితెరపై రారాజుగా వెలుగొందారని, రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారని అన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లని నినదించారని చెప్పారు. కోట్లాది మంది హృదయాల్లో కొలువైన తన తాతగారే తనకు నిత్యస్ఫూర్తి అని అన్నారు.

## ప్రతి నెల మూడో శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమం జరుగుతుంది







రాయల్ జర్నలిజం(బాపట్ల ) జనవరి 18 : పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి మూడో శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. శనివారం రాజీవ్ గాంధీ కాలనీ 3వ వార్డ్ లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట మురళి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది దేశంలోనే పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతి మూడో శనివారం "స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు నివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కడప జిల్లా, మైదుకూరు పట్టణంలో ప్రారంభించారన్నారు. రాష్ట్ర మొత్తం ఈ కార్యక్రమాన్ని ఏక దీక్షతో నిర్వహించే విధంగా పూర్తిస్థాయి లో సూచనలు చేశారన్నారు. ప్రతి వార్డు, గ్రామ, పట్టణ, జిల్లాలో పరిశుభ్రతను ఎలా పాటించాలి అనేది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. మన ఇంటి నుండి పరిశుభ్రతను మొదలు పెట్టాలన్నారు. మన ఇంట్లో ఉండే చెత్తను మూడు




రకాలుగా విడగొట్టాలన్నారు. తడి, పొడి, ప్రమాదకరమైన చెత్తను వాటిని విడివిడిగా చేయాలన్నారు. తడి చెత్త కుళ్లిపోయి ఎరువుగా మారు తుందన్నారు. ఇది రైతులకు, మన పెరట్లోని చెట్లకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పొడి చెత్త కుళ్లే స్వభావం లేనిదని అన్నారు. వీటిని మన ఇంటి దగ్గర పారిశుద్ధ్య కార్మికులు వచ్చి సేకరిస్తారన్నారు. ప్రమాదకరమైన వస్తువులను కొనుగోలు చేయుటకు అనేక సంస్థలు పోటీపడుతున్నాయని అన్నారు. ఈ మూడు రకాల చెత్తను పంచాయతీలలో పంచాయతీరాజ్, పట్టణాల్లో మున్సిపాలిటీలు సేకరించడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికి ఒక ఆర్ ఎఫ్ ఐ డి ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు దాన్ని స్కాన్ చేసి మీరు ఎన్ని బకెట్ల చెత్తని ఇస్తున్నారో లెక్కిస్తుందన్నారు. తద్వారా పాయింట్లు ఇవ్వడం జరుగుతుందని, ఎక్కువ పాయింట్లు వచ్చిన వారికి ప్రోత్సాహకాలు ఇవ్వటం జరుగు తుందన్నారు. ప్రజలందరూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ రోజు జిల్లా వ్యాప్తంగా "స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణపై అధికార యంత్రాంగం పర్యవేక్షిస్తుందన్నారు. ప్లాస్టిక్ ను వాడకుండా ఉంటే సగం పర్యావరణాన్ని కాపాడిన వాళ్ళం అవుతామన్నారు.




2వ పేజీలో

## నా జీవితం టీడీపీ, చంద్రబాబుకు అంకితం: అచ్చెన్నాయుడు



అమరావతి: సామాన్య కుటుంబంలో పుట్టిన ఎన్టీఆర్ అంచెలంచెలుగా ఎదిగారని అచ్చెన్నాయుడు అన్నారు. సినీ రంగంలో మకుటం లేని మహారాజుగా ఎదిగారని చెప్పారు. టీడీపీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చారని... బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణలో పటేల్ పట్వారీ వ్యవస్థను తొలగించింది ఎన్టీఆర్ అని అచ్చెన్న తెలిపారు. మన దేశంలో సంక్షేమం అనే పదం పుట్టింది ఎన్టీఆర్ నోటి నుంచేనని చెప్పారు. దేశంలోని ప్రాంతీయ పార్టీలను ఏకతాటిపైకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్ ది అని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాల ప్రకారం చంద్రబాబు పార్టీని నడిపిస్తున్నారని చెప్పారు. తన ప్రాణం తెలుగుదేశం పార్టీ అని... టీడీపీకి, చంద్రబాబుకి తన జీవితం అంకితమని అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అచ్చెన్నాయుడు, అనిత, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.




## లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తే ..

# గృహ నిర్మాణాలు మరింత వేగం పుంజుకుంటాయి...

పట్టణ ప్రాంతాలలోని లే అవుట్ లను మున్సిపాలిటీ అధికారులు స్వాధీనం చేసుకోవాలి

ఇప్పటికే గృహాలు నిర్మించుకుని నివాసం ఉంటున్న లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలి

పి.ఎం.ఏ.వై కింద ప్రభుత్వం మంజూరు చేసే ఆర్థిక సహాయం రూ.2.50 లక్షలకు పెరగడం సంతోషదాయకం

రాయల్ జర్నలిజం(బాపట్ల ) జనవరి 18 : గృహ నిర్మాణ శాఖ ద్వారా ఏర్పాటైన కొత్త లే అవుట్ లలో అధికారులు మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. గృహ నిర్మాణ శాఖ, అనుబంధ శాఖల అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. నూతనంగా ఏర్పడిన లే అవుట్ లలో 40% గృహ నిర్మాణాలు జరిగితే రహదారులు నిర్మిస్తామని కలెక్టర్ చెప్పారు. సదరు లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తే గృహ నిర్మాణాలు మరింత వేగం పుంజుకుంటాయన్నారు. ప్రాథమిక సమస్యలన్నీ పరిష్కరించడానికి యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 287 లే అవుట్ లు ఉండగా పి ఎం ఏ వై కింద పక్కా గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. లబ్ధిదారులు తమ గృహాలను వేగంగా నిర్మించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాలలోని లే అవుట్ లను మున్సిపాలిటీ అధికారులు స్వాధీనం చేసుకోవాలన్నారు. ఇప్పటికే గృహాలు నిర్మించుకుని నివాసం ఉంటున్న లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలన్నారు. 287 లే అవుట్ లలో అత్యవసరంగా 195 సిసి రోడ్లు నిర్మించాలని గుర్తించినట్లు చెప్పారు. అలాగే 185 సిసి డ్రైన్లు నిర్మించాలన్నారు. 95 లే అవుట్ లకు సురక్షిత తాగునీరు సరఫరా చేయాల్సి ఉందన్నారు. గృహ నిర్మాణ శాఖ అధికారుల నివేదికపై కలెక్టర్ సమీక్షించారు. స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా 100 రోజుల అభివృద్ధికి నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలని. రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష గృహాల గృహప్రవేశాలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాలు ఫిబ్రవరి 12వ తేదీ నాటికి చేరుకోవాలని ఆదేశించారు. పి ఎం ఏ వై కింద ప్రభుత్వం మంజూరు చేసే ఆర్థిక సహాయం రూ.2.50 లక్షలకు పెరగడం సంతోషదాయకమని కలెక్టర్ అన్నారు. నగదు పెంచి ఇస్తున్న పథకానికి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ శరవేగంగా జరుగుతుందన్నారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కింద 2,800 కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. పట్టణ ప్రాంతాలలో 305 కుటుంబాలను, గ్రామీణ ప్రాంతాలలో 89 కుటుంబాలను ఎంపిక చేశామన్నారు. మొత్తంగా జిల్లాలో 3,194 కుటుంబాలను అర్హులుగా గుర్తించినట్లు వివరించారు. వారందరికీ పక్కా గృహాలను మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వం మంజూరు చేసే గృహాలను శరవేగంగా నిర్మించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం కింద 90 రోజుల పని దినాలు కల్పిస్తామన్నారు. గృహ నిర్మాణ పథకానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానించినట్లు వివరించారు. గృహ నిర్మాణాలు చేసుకునే స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రత్యేకంగా రుణ సదుపాయం కల్పించాలని ఆదేశించారు. 14,603 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలనే లక్ష్యానికి కేవలం 4,671 వ్యక్తిగత మరుగుదొడ్లు మాత్రమే పూర్తి చేయడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. నెలరోజుల గడువులో లక్ష్యాలను అధిగమించాలన్నారు. గృహ నిర్మాణాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవడానికి అధికారులు సూక్ష్మ ప్రణాళికతో ముందుకు సాగాలని వారిలో స్ఫూర్తిని నింపారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారుల సర్వే పూర్తయిందని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. జిల్లాలో 19,787 మంది లబ్ధిదారులకు పక్కా గృహాలను 2017 సంవత్సరంలో ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అందులో 14,000 మంది లబ్ధిదారులు తమ గృహ నిర్మాణాలను పూర్తి చేశారన్నారు. కేవలం ఇద్దరు మాత్రమే నిబంధనలు దాటి అదనపు ఇస్తీర్ణంలో గృహాలను నిర్మించుకున్నారని తెలిపారు. మిగిలిన లబ్ధిదారులంతా గృహాలను నిర్మించుకోలేదని వివరించారు. ఆమేరకు ప్రభుత్వానికి నివేదిక పంపుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తున్న అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ చెప్పారు. ఆ దిశగా అధికారులు పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజా



ప్రతినిధులు, ముఖ్య అతిధులు ప్రభుత్వానికి ఇచ్చిన అర్జీలపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. కలెక్టరేట్ సిబ్బంది చురుగ్గా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నిర్లిప్తంగా విధులు నిర్వహించరాదని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, గృహ నిర్మాణ శాఖ పీడి వెంకటేశ్వర్లు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు ప్రభంజనం: వేగేశన



వెండితెరపై రారాజుగా వెలుగొందారు, రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు

2 రూ.లకే కిలో బియ్యం, రేషన్ వ్యవస్థ ను ప్రవేశపెట్టి పేదప్రజల గుండెల్లో దేవుడై నిలిచాడు

తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైంది

రాయల్ జర్నలిజం(బాపట్ల ) జనవరి 18 : యుగపురుషుడు,విశ్వ విఖ్యాత నటసార్వభౌమ,పద్మశ్రీ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్థంతి సందర్భంగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బాపట్ల పట్టణ ఏరియా వైద్యశాలలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 29వ వర్థంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నాను. ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు ప్రభంజనం, అదొక సంచలనం. తెలుగువాడి విశ్వరూపం. వెండితెరపై రారాజుగా వెలుగొందారు, రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు. తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచారు. తెలుగుజాతి



ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైంది.'సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు' అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది... నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్. బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది...స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త...స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్థంతి సందర్భంగా ఆ మహానాయకుని స్మృతికి నివాళులర్పిద్దాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో... "అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం" అని నిరూపించిన మాననీయులు ఎన్టీఆర్



ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందాం. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని...తెలుగు జాతిని నెంబర్ వన్ చేసేందుకు కంకణబద్ధులై ఉన్నామని తెలుపుతూ కోట్లాది హృదయాల్లో కొలువైన నందమూరి తారక రామారావు నాకు నిత్యస్ఫూర్తి. తన నటన కౌశల్యంతో తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన ఘనత ఎన్టీఆర్ గారిదే. నటుడిగా తనని ఆదరించిన ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ని స్థాపించి రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా కేవలం 8 నెలల్లో అధికారంలోకి వచ్చి ఎన్నో సంస్కరణలు చేపట్టారు. మహిళాలకు ఆస్తిలో సగం వాటా హక్కు కల్పించి వారికి ఆర్థిక సామాజిక గౌరవం కల్పించి మహిళ సంక్షేమం కొరకు విశేష కృషి చేసారు. 2 రూ.లకే కిలో బియ్యం, రేషన్ వ్యవస్థ ను ప్రవేశపెట్టి పేదప్రజల గుండెల్లో దేవుడై నందమూరి తారక రామారావు గారు నిలిచారు అని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,టిడీపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ,పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, రాష్ట్ర తెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎంపిపి మానం విజేత,తోట నారాయణ,మాజీ పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వరరావు,పల్లం సరోజిని మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి నెల మూడో శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమం జరుగుతుంది

(మొదటి పేజీ తరువాయి)

అందరూ ఈరోజు నుండి ప్లాస్టిక్ వాడటం ఆపేసి జనపనార, కాటన్ తో తయారు చేసిన వస్తువులను వాడాలన్నారు. శుభకార్యాలలో స్టీల్ గ్లాసులు, స్టీల్ ప్లేట్లు వాడి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కష్టానికి ప్రతిఫలంగా మనమందరం ఆయన మార్గంలో నడవాలని అన్నారు. ప్రభుత్వ విధివిధానాల్లో భాగంగా ప్రజలు బాగుండాలన్నారు. మున్సిపాలిటీ వ్యవస్థ ప్రజలకు చేదోడు వాదోడుగా పనిచేయాలన్నారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి అందించే విధంగా ఉండాలన్నారు. మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మనం ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటామన్నారు. వీటన్నింటికీ మూలం పరిశుభ్రత అని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. సమస్త జీవులు, ప్రజలు, సుఖ సంతోషాలతో ఆహ్లాదకర వాతావరణంలో ఆనందంగా ఉండుటకు మన వంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. ఈ విధంగా చేస్తే మనం కలలు కంటున్నా స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ బాపట్లని సాధిస్తామన్నారు. పరిసరాల పరిశుభ్రత కోసం కేంద్ర ప్రభుత్వం నిధులను ఖర్చు చేస్తుందన్నారు. మున్సిపల్ అధికారులు ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా ప్రజలు చైతన్యం పొందుతా రన్నారు. ప్రజలు ఇంటి పన్ను, నీటి పన్నులను సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి దోహద పడాలన్నారు. బాపట్ల, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం యొక్క బాధ్యత అని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్య పరిస్థితులు బాగుంటాయని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక రకాలైన కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించిన ప్రజల భాగస్వామ్యం ఉండాలని అన్నారు. ప్రజల భాగస్వామ్యం లేనిదే ఆ కార్యక్రమా లు విజయవంతం కావనిఆయన అన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్తులై స్వచ్ఛ బాపట్ల ను, ప్రజల ఆరోగ్యాలను కాపాడే విధంగా ముందుకు సాగాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, బాపట్ల శాసనసభ్యులు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కలసి ప్రజలతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుట పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, బీసీ సంక్షేమ శాఖ అధికారి శివలీల, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తాసిల్దార్ సలీమా, రెడ్ క్రాస్ నారాయణభట్టు పాల్గొన్నారు.

# మైనర్ లు వాహనాలు నడపకుండా తల్లి దండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల ) జనవరి 18 : జాతీయ రహదారి భద్రతా మసోత్సవాలలో భాగంగా ఈ రోజు రవాణా మరియు పోలీస్ శాఖలు సంయుక్తంగా వాహన తనిఖీలు నిర్వహించడంతో పాటుగా వాహన దారులను రహదారి భద్రత పై అవగాహన కల్పించారు. స్థానిక అంబేద్కర్ స్టేట్యూ సెంటర్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో హెల్మెట్ ధరించడం మరియు సీట్ బెల్ట్ ధరించడం వలన ఉపయోగాలను, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చెయ్యడం మరియు మద్యపానం సేవించి వాహనాలను నడపడం వలన సంభవించే ప్రమాదాలను వాహన దారులకు తెలియచెయ్యడమైనది. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి. కె.పరంధామ రెడ్డి మాట్లాడుతూ తల్లి తండ్రులు పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో జాగ్రత వహించాలని , 18 సంవత్సరాల వయసు నిండి లైసెన్స్ పొందిన తరువాత మాత్రమే పిల్లలకు వెహికల్ డ్రైవ్ చెయ్యడానికి అనుమతించాలని ఆయన కోరారు. పరిణతి లేకుండా డ్రైవ్ చేస్తే ప్రమాదాలు జరగడానికి ఎక్కువ అవకాశం ఉందని, తరువాత బాధ పడి ప్రయోజనం ఉండదని తల్లి తండ్రులు గ్రహించాలని అన్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడవద్దని ఆయన కోరారు. హెల్మెట్ ధరించకుండా తనిఖీలలో పట్టుబడితే వెయ్యిరూపాయలు జరిమానాతో పాటు 3 నెలల పాటు లైసెన్స్ రద్దు చేయబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ దారులు డి. రంగా రావు, కె. ప్రసన్న కుమారి , టౌన్ సి.ఐ ఆర్.రాంబాబు, సహాయ మోటార్ వాహన తనిఖీ దారులు అంకమ్మరావు, సురేష్ ల తో పాటుగా రవాణా శాఖ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## ఏలూరులో ఉత్సాహపూరిత వాతావరణం...

# ప్రారంభమైన స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛదివాస్..

**స్వచ్ఛతపై సామూహిక ప్రతిజ్ఞ..**

**స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛదివాస్ కార్యక్రమంలో పాల్గొన్నజిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి),..**

**అనంతరం పాత బస్టాండ్ ఆవరణలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్, జెడ్పి చైర్ పర్సన్, ఎమ్మెల్యే..**

**ప్రజల భాగస్వామ్యంతో ఏలూరు జిల్లాను సుందరంగాను, పరిశుభ్రంగాను ఉంచాలి..**



ఏలూరు,జనవరి, 18రాయల్ జర్నలిజం : ఏలూరు నగరంలో శనివారం ఉత్సాహపూరిత వాతావరణంలో "స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమం ప్రారంభమైయింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి , జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) , స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛంధ సంస్దలు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీపురు చేతపట్టి బస్టాండ్ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అనంతరం బస్టాండ్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. తదుపరి అధికారులు, ప్రజలు, విద్యార్థులు, మహిళలతో కలిసి మానవహారంగా ఏర్పడి వారందరితో స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛదివాస్ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె . వెట్రి సెల్విమాట్లాడుతూ దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతినెలా మూడవ శనివారం "స్వచ్ఛత" కోసం అంకితం కావాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు పర్యావరణ పరిరక్షణ అంశంలో సామాజిక భాగస్వామ్యం (కమ్యునిటీ ఎంగేజ్ మెంట్) ను ప్రోత్సహించడం, పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, యాత్రికులు, పెట్టుబడిదారులను మరింత ఆహ్వానించే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపర్చడం, పిల్లలు, భవిష్యత్ తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా పల్లెలు, పట్టణాలలో ఎక్కడా అపారిశుధ్యం ఉండకుండా మంచి ఆరోగ్యవంతమైన పరిసరాలు ఏర్పాటు చేసుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. చెత్త కుప్పల తొలగింపు, తాగు నీటి వసతుల క్లోరినేషన్, మురుగు కాలువలు శుభ్రం చేయడం, చెరువుల వద్ద చెత్త లేకుండా చూడటం, సామాజిక మరుగుదొడ్లను గుర్తించడం - ఉపయోగంలోకి తీసుకురావడం, ఇంటింటా తడిచెత్త - పొడిచెత్త ప్రక్రియ కొనసాగించడం, కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలను చేపట్టాలని వెల్లడించారు. రాబోయే రోజులలో ఏలూరు జిల్లా సుందర, పరిశుభ్రత జిల్లాగా మార్చాల్సిన బాధ్యత జిల్లాలో ఉన్న అందరకు బాధ్యత ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఒక్కో నెలలో ఒక్కో థీమ్ తోప్రతి నెల ఒక థీమ్ తో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని ఆమె వెల్లడించారు. జనవరి మాసంలో "న్యూ ఇయర్ - క్లీన్ స్టార్" థీమ్ తోను, ఫిబ్రవరి మాసంలో "సోర్స్ - రిసోర్స్" , మార్చిలో "అవాయిడ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ %-% ప్రమోట్ రీయూజబుల్స్", ఏప్రిల్ లో "ఇ-చెక్, మే లో "నీరు-మీరు", జూన్ లో "బీట్ ది హీట్", జులై లో "ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్", ఆగస్టు లో "మాన్ సూన్ హైజినిక్", సెప్టెంబరు లో "గ్రీన్ ఏ.పి", అక్టోబరులో "క్లీన్ ఎయిర్", నవంబరులో "పర్సనల్ అండ్ కమ్యునిటీ హైజిన్", డిశంబరు మాసంలో "ఆపర్చునిటీస్ ఇన్ ఎన్విరాన్మెంట్" థీమ్ లతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ మన గృహాన్ని ఏవిధంగా పరిశుభ్రంగా ఉంచుకుంటున్నామో అదే విధంగా మనం నివసించే పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవల్సిన భాధ్యత అందరిపై ఉందని తెలిపారు. పొడిచెత్త, తడిచెత్త వేరుచేసి ఇంటింటికి వచ్చే పారిశుధ్య వాహనానికి అందించాలని చాలామంది పారిశుధ్యాన్ని డ్రైనేజీల్లో వేయడం వల్ల వ్యర్థపదార్థాలు నిల్వవుండి పరిసరప్రాంతం అపరిశుభ్రం అవతున్నాయన్నారు.

ప్రతిఒక్కరూ మార్కెట్ కి వెళ్లినపుడు తన సొంత బ్యాగులను ఉపయోగించుకొని ప్లాస్టిక్ నియంత్రణకు దోహదపడాలన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛదివాస్ ఏలూరు నగరంలో ఉద్యమంలా సాగి స్వచ్ఛహేలాపురిగా నిలిపేందుకు ప్రతిఒక్కరు భాగస్వామ్య కావాలన్నారు. ప్రస్తుత పరిశుభ్రత చేస్తున్న ప్రాంతాలు తిరిగి అపరిశుభ్రం కాకుండా నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. ఏలూరు కాలువను కూడా ప్రక్షాళన చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. నగర సుందరీకరణలో భాగంగా రోడ్ల డివైడర్లకు వేసిన పేయింట్లపై పోస్టర్లు, కరపత్రాలు, స్టిక్కర్లు అంటించకూడదని హితవు పలికారు. అటువంటి చర్యలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరాన్ని పరిశుభ్రతతో సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు భాగస్వామ్యం చాలా అవసరమని పారిశుధ్యంలో ప్రజలు అధికారులకు సహకారం అందించాలన్నారు. పరిసరాలు బాగుంటేనే ఆరోగ్యం బాగుంటుదనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించాలన్నారు. పారిశుధ్యమే ప్రగతికి చిహ్నమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు కార్పోరేటర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు,నగరపాలక కమీషనరు ఎ. భానుప్రతాప్, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, డిఆర్డిఎ పిడి ఆర్. విజయరాజు, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, డిపివో కె. అనురాధ, జిల్లా పౌరసరఫాల సంస్థ మేనేజరు వి. శ్రీలక్ష్మి, డిఎస్ఓ ఆర్ఎస్ఎస్ రాజు, జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం.ముక్కంటి, తహాశీల్దారు శేషగిరి, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి, ఆర్ టిసి డిఎం డి. వాణి, మానవతా సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడి సొంత ఇంటి కలను సాకారం చేస్తాం

**దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**



పెదవేగి, జనవరి18రాయల్ జర్నలిజం దెందులూరు నియోజకవర్గంలోని గ్రామీణ స్థాయిలోని ప్రతి పేదవాడికి మూడు సెంట్లు ఇంటి స్థలాన్ని ఉచితంగా అందించి వారి సొంత ఇంటికలను సాకారం చేయడానికి చర్యలు చేపట్టినట్టు దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమ నేని ప్రభాకర్ గారు తెలిపారు.దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం నియోజకవర్గంలోని పలువురు కూటమి నాయకులు, అధికారులు, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను మర్యా దపూర్వకంగా కలిశారు. ఎన్టీయార్ వర్ధంతి సందర్భంగా దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో కూటమి నాయకులతో కలిసి ఎన్టీయార్ విగ్రహానికి పూల మాల వేసి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఘనంగా ఎన్టీయార్ కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కి వివరించగా సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపడతామని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ భరోసా ఇచ్చారు..ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారూ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో పేదలకు ఇళ్ల స్థలాలు నిర్మిస్తామంటూ జగన్ మోసం చేశారని, నివాసయోగ్యంకాని ప్రదేశాలను ప్రజలకు కేటాయిస్తూ వాళ్లని మోసం చేశారని, కాలనీల నిర్మాణాల పేరుతో కోట్లాది రూపాయల ప్రజల సొమ్మును వైసిపి నాయకులు దోచుకున్నారని ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవాడి సొంతం ఇంటి కలను సాకారం చేసేలా చర్యలు చేపట్టి వారికి అండగా నిలుస్తున్నామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు..

# దీనజన బాంధవుడు ఎన్టీఆర్..

**ఘనంగా నివాళులర్పించిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి...**

**రక్తదానం చేసిన 50 మంది నాయకులు, కార్యకర్తలు...**



ఏలూరు సిటి,(రాయల్ జర్నలిజం పేద వర్గాలను అన్నివిధాలా ఆదుకున్న మహనీయులు ఎన్టీ రామారావు ఒక్కరేనని ఎమ్మెల్యే బడేటి చంటి కొనియాడారు. ఆయన చూపిన సేవా మార్గంలో నడుస్తూ... తెలుగుదేశం పార్టీ ఎన్నో ట్రస్టుల ద్వారా ఎంతోమందికి చేయూతనిందిస్తోందని చెప్పారు. ఏలూరు అమీనాపేటలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఆయన విగ్రహానికి ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి, ఘన నివాళు లర్పించారు. అనంతరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించగా... దాదాపు 50 మంది నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ... దాదాపు 30 సంవత్సరాల పాటు వెండి తెర రారాజుగా వెలుగొందిన స్వర్గీయ ఎన్టీఆర్ 1982లో అప్పటి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా టీడీపీని స్థాపించి, తొమ్మిది నెలల వ్యవధిలో ముఖ్యమంత్రి పీఠాన్ని అధీష్టించి, బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. ఆ సమయంలో చింతలపూడి రోడ్డులో జరిగిన ఎన్టీఆర్ సభకు తాను హాజరైయ్యానని, అదే పార్టీలో ఇప్పుడు శాసనసభ్యుడిగా ఉండడం గర్వంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. 1983లో ఎన్టీఆర్ అద్భుత విజయంతో చరిత్ర సృష్టిస్తే... 2024 లో చంద్రబాబు ఆధ్వర్యంలో ఆ చరిత్రను తిరగరాసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని చెప్పారు. ఎన్టీఆర్ ట్రస్ట్, బసవతారకం క్యాన్సర్ ఇన్ స్టిట్యూట్, భవనేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ట్రస్టుతో ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పేదల సంక్షేమానికి గడచిన ఆరు నెలలుగా అంకితభావంతో కృషిచేస్తున్నానని చెప్పారు. ఈ ఆరు నెలల్లో సామాన్యుని పరిస్థితి ఏంటో అందరూ గుర్తించారని, రానున్న రోజుల్లో మరింత సంక్షేమాన్ని వారు అందుకుంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వచ్చే మూడు నెలల్లో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తవుతుందని, 2025 సంవత్సరం కార్యకర్తలకే సొంతమన్న విషయం త్వరలో పార్టీ అధినేత తన చేతల ద్వారా చేసిచూపిస్తారని బడేటి చంటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఉప్పాల జగదీష్ బాబు, కోఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, పార్టీ నాయకులు ఎంబిఎస్ శర్మ, పూజారి నిరంజన్, మారం అను, దాకారపు రాజేశ్వరరావు, వందనాల శ్రీను, ఆర్నేపల్లి తిరుపతి, బొద్దాని శ్రీనివాస్, బెజ్జం రాజేష్ పుత్ర, చిన్ని అర్జున్, కడియాల విజయలక్ష్మీ, తవ్వా అరుణకుమారి, బెజ్జం అచ్చాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఘాట్ ఇలానా..? నారా లోకేష్ అసంతృప్తి

రాయల్ జర్నలిజం: ఎన్టీఆర్. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పక్కా ఇళ్లు, జనతా వస్త్రాలు, మధ్యాహ్న భోజన పథకం, రూ. 2 కే కిలో బియ్యం. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది ఎన్టీఆర్. ఆయన ఒక్కరితో ప్రారంభమైన ప్రయాణం నేడు కోటి మందితో అతి పెద్ద కుటుంబంగా మారింది. కోటి సభ్యత్వాలతో ఆయనకు ఘన నివాళులు అర్పించినట్లు లోకేష్ పేర్కొన్నారు.

**తెలంగాణలో టీడీపీ బలోపేతం చేస్తాం**

తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పునర్నిర్మాణంపై చర్చిస్తున్నామని, త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని మంత్రి లోకేష్ తెలిపారు. తెలంగాణలో 1.60 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారని, టీడీపీపై తెలంగాణ ప్రజలకు ప్రేమ, ఆశ ఉందన్నారు. తెలంగాణలో టీడీపీని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని లోకేష్ చెప్పారు.

# చెత్త రవాణా వాహనం ప్రారంభించి, స్వయంగా నడిపిన పవన్ కళ్యాణ్...

(మొదటి పేజీ తరువాయి)

శాసనసభ్యుడు దూళిపాళ్ల నరేంద్ర కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక, పవన్ కల్యాణ్ నంబూరులోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం వద్ద మొక్కను నాటి 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ స్థాయిలో సేకరించిన చెత్త నిర్వహణా క్రమాన్ని పరిశీలించారు. మొదట పళ్లు, కూరగాయల వ్యర్థాల నిర్వహణను పరిశీలించారు. ప్లాస్టిక్ వ్యర్థాల రీ సైక్లింగ్, శానిటరీ వేస్ట్ మేనేజ్ మెంట్ పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాలతో వర్మి కంపోస్ట్ తయారీ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. ఇళ్ల నుంచి చెత్త సేకరణకు ఉపయోగిస్తున్న మూడు రకాల బుట్టలను అధికారులు పవన్ కళ్యాణ్ కు చూపారు. తడి చెత్త, పొడి చెత్తతో పాటు విష పూరిత వ్యర్థాలను వేరు చేసేందుకు ఇంటికి మూడు చెత్త బుట్టలు ఇస్తున్నట్టు తెలిపారు. చెత్త నిర్వహణలో ఉపయోగించే వివిధ రకాల యంత్ర పరికరాల పనితీరుని శ్రీ పవన్ కళ్యాణ్ గారు అడిగి తెలుసుకున్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్న గ్రామాల వివరాలు, సంపద సృష్టి కేంద్రాల సహకారంతో పండించిన పళ్లు, కూరగాయల ప్రదర్శనను తిలకించారు. అంతేకాదు, ఇటీవల విజయవాడ వరదల్లో అహర్నిశలు పని చేసి పారిశుధ్య మెరుగుదలకు కృషి చేసిన 35 మంది స్వచ్ఛ కార్మికులను పవన్ కళ్యాణ్ సత్కరించారు. ప్రతి ఒక్కరినీ పేరు పేరునా పలుకరిస్తూ, శాలువా కప్పి నూతన వస్త్రాలు, పళ్లు బహూకరించారు.

# ఎంఎస్ఎంఇ సర్వేను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ఏలూరు సిటి,రాయల్ జర్నలిజం జిల్లాలోని ప్రతి మండలం, సచివాలయాలకు లక్ష్యాన్ని కేటాయించడం ద్వారా.. ఎంఎస్ఎంఇ సర్వేను వేగవంతం చేయాలన్నారు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి. ఈ మేరకు ఆమె సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, రెండు వారాలలోపు లక్ష్యాలను సాధించాలని స్పష్టం చేశారు. ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ప్రధాన మంత్రి విశ్వకర్మయోజన దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను యుద్ధప్రాతిపధికపై పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో పారిశ్రామిక పురోగతి మరియు వృద్ధి రేటును మెరుగుపరచడానికి కాలానుగుణంగా పారిశ్రామిక శిఖరాగ్ర సమావేశాలు నిర్వహించాలన్నారు. ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్‌లో ఉన్న పరిశ్రమల అమలును పర్యవేక్షించాలని కమిటీ స్థితి నివేదికను సమర్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఐటిడిఏ గిరిజన ఉత్పత్తుల మార్కెటింగ్‌ను ప్రోత్సహించాలని ఐటిడిఏ ఏపివోను ఆదేశించారు. పిఎంఇజిపి ధరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరిం చా ల న్నా రు.





ఏలూరులో కార్వేట్, బంగారు నగల తయారీ రెండు ప్రతిపాదిత క్లస్టర్లకు సంబంధించి సమావేశం నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సుబ్రహమణ్యేశ్వరరావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఎల్ డిఎం డి. నీలాద్రి, వ్యవసాయశాఖ జెడి హబీబ్ భాషా, ఉద్యానశాఖ డిడి రామ్మోహన్, ఎపిఐఐసి జెడ్ఎం కె. బాబ్జి, వాణిజ్యపన్నుల శాఖ డిప్యూటీ కమీషనరు రాంబాబు, లీగల్ అండ్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ హరిప్రసాద్, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆర్. త్రినాధరావు, కాలుష్యనియంత్రణ మండలి ఇఇ వెంకటేశ్వరరావు, గ్రౌండ్ వాటర్ డిడి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# మండపేటలో ఆధార్ ప్రత్యేక క్యాంప్



మండపేటరాయల్ జర్నలిజం మండపేట లో ఆధార్ ప్రత్యేక క్యాంప్ లు నిర్వహిస్తున్నట్లు మండపేట పురపాలక సంఘం కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు.మండపేట పురపాలక సంఘ పరిధిలో 21, నుండి 24వీవ తేదీ వరకు , 27 నుండి 30 వ తేదీన వరకు ఆధార్ ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామని చెప్పారు. పట్టణ ప్రజలందరూ ఈ ఆధార్ క్యాంపు లో "0-6" వయసు వారికి బాల అధార్ "6" సంవత్సరాల వయసు దాటిన వారికి తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ సర్వీసులను సద్వినియోగం చేసుకావాలని కోరారు. 21,22 తేదీలో న్యూ కాలని శ్రీ ప్రకాశం మున్సిపల్ స్కూల్ అంగన్వాడీ సెంటర్ లో ఆధార్ ప్రత్యేక క్యాంప్ నిర్వహిస్తామన్నారు. 23,24 తేదీల్లో రావులపేట జనార్ధన మున్సిపల్ స్కూల్ అంగన్వాడీ సెంటర్ లో క్యాంప్ నిర్వహిస్తామన్నారు. 27,28 తేదీల్లో సత్యశ్రీ రోడ్ ఎస్ ఎస్ వి వి మున్సిపల్ హైస్కూల్ లో నిర్వహిస్తామన్నారు. 29,30 తేదీల్లో హరిజన పేట బాపూజీ స్కూల్ లో నిర్వహిస్తామన్నారు.

## వ్యక్తిగత శుభ్రతే..సమాజ పరిశుభ్రత...: స్వచ్ఛ దివస్‌లో.. నల్లమిల్లి




అనపర్తి(రాయల్ జర్నలిజం) ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించిన నాడు సమాజం పరిశుభ్రంగా ఉంటుందని అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోగలమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ దివస్... కార్యక్రమంలో భాగంగా అనపర్తి ఎంపీడీవో ఎం.రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించుకోవాలంటే వ్యక్తిగత శుభ్రత సామాజిక శుభ్రత ల గురించి ప్రజలను చైతన్యవంతులు చేయాలని అప్పుడే బావి భారత ఆరోగ్య సమాజం ఏర్పడుతుందన్నారు. ఇది పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులలో ఎంతో అవసరమన్నారు. సమాజానికి శుభ్రత పరిశుభ్రతను అలవాటు చేస్తే అది బావి సమాజాలకు వారసత్వంగా వెళుతుందని ఆయన సూచించారు. ఈ స్వచ్ఛ దివస్ వంటి కార్యక్రమాలు చంద్రబాబు నాయుడు సమయంలో పచ్చదనం పరిశుభ్రత, పేరుతో ఎప్పుడు అమలు చేశారని దానిని తరువాత ప్రభుత్వాలు అమలు చేయటం మానివేసేయ్ అన్నారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి పరిపాలన వచ్చిన తర్వాత ఈ ప్రోగ్రాం మళ్లీ జీవం పోసుకుందన్నారు. గ్రామపంచాయతీ వీధులలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, కూటమి నేతలు చీపురులు పుచ్చుకుని వీధులను ఉడ్చారు. అంతకుముందు అధికారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛ దివస్ పై ప్రమాణం చేశారు. ఆయన వెంట ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కర్రి శేషారత్నం, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, అనపర్తి సర్పంచ్ వార కుమారి, రామవరం గ్రామ సర్పంచ్ గిరడ గంగాభవాని, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



మండపేట(రాయల్ జర్నలిజం ఇటీవల ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుని ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్న 10 మందికి రూ.7,94,627/-లు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయ్యాయి. చెక్కులను శనివారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, శాసన సభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు బాధిత కుటుంబాలకు అందజేశారు. మండపేట కి చెందిన బొడ్డపాటి మంగరాజు కు రూ.24,000/-లు, షేక్ ఇస్మాయిల్ కు రూ.40,030/-లు, జెడ్.మేడపాడు గ్రామానికి చెందిన కంచర్ల చంద్రశేఖర్ కు రూ.2,65,110/-లు, మన్యం చిట్టెమ్మ కు రూ.20,675/-లు, అర్తమూరు గ్రామానికి చెందిన కొవ్వూరి శ్రీనివాసరెడ్డి కి రూ.30,000/-లు, కూర్మాపురం గ్రామానికి చెందిన గుణ్ణం నెహంత్ కు రూ.1,09,253/-లు, చెల్లూరు గ్రామానికి చెందిన ఇళ్ళ దుర్గామహేష్ కు రూ.1,38,760/-లు, వెదురుపాక గ్రామానికి చెందిన గుబ్బల హేమప్రియ కి రూ.26,216/-లు, మాచవరం గ్రామానికి చెందిన వెలగల సోమిరెడ్డి కి రూ.1,20,583/-లు, అద్దంకివారిలంక గ్రామానికి చెందిన కర్రి వీరేంద్ర కు రూ.20,000/-లు, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, గుణ్ణం పనసయ్య, సత్తి శ్రీనివాసరెడ్డి, రాయుడు సురేష్, మేడపాటి రవీంద్రరెడ్డి, తిపర్తి శ్రీరమేష్, లిమ్మలపూడి సత్యనారాయణ, జొన్నపల్లి సూర్యారావు, ఈదిపల్లి మంగరాజు, చుండ్రు రాజు, మొరంపూడి రాజ్ కుమార్, తాతపూడి విన్నుబాబు, దేవు శ్రీను, సత్తి సత్యనారాయణ, తానంకి చంద్రశేఖర్, తదితర్లు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత




మండపేట( నిఘా విలేకరి) పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మండపేట పురపాలక సంఘం కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు.స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండపేట పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం కు మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. టిడిపి, వైసీపీ కౌన్సిలర్స్ కార్యాలయ సిబ్బంది వార్డ్ కార్యదర్శులు, మెప్మా సి. ఎం.ఎం, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## దివంగత ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం:వేగుళ్ళ



మండపేటరాయల్ జర్నలిజం పేదోడి కలలు సాకారం చేసేందుకు దివంగత ఎన్టీఆర్ చేసిన సేవలు ఎప్పటికీ చరిత్ర లో చిరస్తాయి లో నిలుస్తాయని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు.టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని మండపేట టిడిపి కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎన్.టి.ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక కరాచి సెంటర్ వద్ద ఉన్న ఎన్.టి.ఆర్ విగ్రహం వద్దకు వెళ్ళి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహనీయుడు ఎన్.టి.ఆర్ అన్నారు. రాష్టానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పార్టీ స్థాపించిన 9 నెలల లోనే అధికారంలోకి వచ్చిన మహా నాయకుడు ఎన్.టి.ఆర్ అన్నారు. సంక్షేమ పథకాల ఆద్యుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. వృద్ధులు వితంతు ఫించను పథకాన్ని తీసుకువచ్చిన మొట్టమొదటి ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్ అన్నారు. మహిళలకు ఆస్థిలో హక్కు, స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ వంటి అనేక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. 'సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు' అని ఎన్.టి.ఆర్ విశ్వసించిన సిద్ధాంతాన్ని ప్రతీ ఒక్కరూ పాటించాలన్నారు. ప్రస్తుతంకోటి సభ్యత్వాలు ఉన్న పార్టీ తమదన్నారు. అంటే కోటి మంది సైనికులను కలిగి ఉన్నట్లేనని పేర్కొన్నారు. తెలుగుదేశంపార్టీ సాధించిన రికార్డు అని ఎమ్మెల్యే అన్నారు. ఇందులో నమోదైన ప్రతీ సభ్యత్వం వెనుక పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పట్టుదల, ప్రోత్సాహం ఉందన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం ఆయన తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు ఉన్నాయన్నారు. పార్టీకి, కార్యకర్తకు మధ్య ప్రధానమైన అనుసంధాకర్తగా లోకేష్ నిలిచారన్నారు. కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా మొదటగా గుర్తొచ్చేది లోకేష్ నని, అందుకే ఆయన పిలుపును అందుకుని ప్రతీ కార్యకర్త చాలా కష్టపడి పార్టీని ఇంటింటికీ తీసుకువెళ్ళి సభ్యత్వాలను నమోదు చేయించారన్నారు. కష్టపడిన ప్రతీ కార్యకర్తకూ స్వయంగా ఫోన్ చేసి లోకేష్ స్ఫూర్తిని నింపారన్నారు. ఫలితంగా ఈ కోటి సభ్యత్వాల రికార్డును సాధించామని ఎమ్మెల్యే అన్నారు. సరిగ్గా పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి సమయానికి ఈ రికార్డును సాధించడం అంటే లోకేష్ నేతృత్వంలో కార్యకర్తలందరూ కలిసి ఇది ఆ మహానుభావునికి అర్పించిన ఘన నివాళిగా భావిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వరప్రకాష్, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి రాంబాబు, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి దొరబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, 6వ వార్డు కౌన్సిలర్ కాశిన కాశీ విశ్వనాధం,వాదా ప్రసాద రావు,టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్

### నియోజకవర్గంలో ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాలు : పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి



అనపర్తి రాయల్ జర్నలిజం పేదల సంక్షేమమే ధ్యేయంగా బడుగు బలహీన వర్గాల కోసం పార్టీ స్థాపించి, అధికారంలోకి వచ్చి సంక్షేమ పథకాలకు ఆద్యుడు అయ్యారనిస్వర్గీయ ఎన్టీ రామారావు ని ఎమ్మెల్యేనల్లమిల్లి రామకృష్ణారెడ్డి కొనియాడారు . అనపర్తి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా వివిధ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొని నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గంలోతెలుగువారి ఆత్మగౌరవని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన చేసిన మహనీయుడు రామారావు అని తెలిపారు. ఆనాడు కాంగ్రెస్ పాలనలో ఢిల్లీలో అణగదొక్కబడిన తెలుగువారి వాడి వేడిని వినిపించిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన కేవలం 9 నెలల లోనే అధికారంలోకి వచ్చి, ప్రజలకు మొట్టమొదటిసారిగా సంక్షేమ పథకాలు పేదలందరికీ ఇల్లు, క్లియర్ రెండు రూపాయలకే బియ్యం అందించిన మహనీయుడు నందమూరి తారక రామారావుఅన్నారు. సంక్షేమ పథకాలకు దేశంలోనే ఎన్టీఆర్ ఆదర్శంగా నిలిచారన్నారు. పటేల్ పట్వారిని చేస్తున్న రద్దుచేసి, ప్రజలకు సౌకర్య వంతమైన పాలన అందజేశారు అన్నారు. ముఖ్యంగా మహిళలకు ఆస్తి హక్కు కల్పించరని అన్నారు. రాజకీయంగా మహిళలకు బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ వర్తింపజేసిన ఘనత ఎన్టీఆర్ ది అని అన్నారు. పరిపాలన సభ్యుల బియ్యం కోసం మండల వ్యవస్థను తీసుకొచ్చారని అన్నారు. రాజకీయంగా పరిపాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి వ్యక్తికి ఇప్పటివరకు భారతరత్న అవార్డుని ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు.ఇప్పటికైనా భారత ప్రభుత్వం ఎన్టీఆర్ కి భారతరత్న ఇచ్చి గౌరవించాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా రామవరం, పొలమూరు, అనపర్తి గ్రామాలలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాలకు నివాళులర్పించి, అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు రొట్టెలను పంపిణీ చేసారు. హాస్పిటల్ కి వచ్చిన రోగులందరికీ భోజన ఏర్పాట్లు చేశారు.మహేంద్రవాడలో తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





### కోటి సభ్యత్వాలతో...

## ఎన్టీయార్‌కు నిజమైన నివాళి

- ఎన్టీఆర్ జీవితం ఎంతోమందికి ఆదర్శం
- సంస్కరణలకు, సంక్షేమానికి ఆద్యుడు
- ఎన్టీఆర్ బాటలో నడుస్తున్న చంద్రబాబు, లోకేష్
- రాజమండ్రి సిటీ ఎప్పటికీ టీడీపీ కంచుకోట
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు
- ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టీడీపీ నేతలు నివాళి
- రోగులకు పండ్లు పంపిణీ... అన్న క్యాంటీన్‌లో పేదలకు భోజనం పంపిణీ



రాజమహేంద్రవరం రాయల్ జర్నలిజం:తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు జీవితం ఎంతోమందికి ఆదర్శమని రాజమ ండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ( వాసు) అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణు గోపాల రాయుడు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతారని పేర్కొన్నారు. ఈసారి కోటికి పైగా టీడీపీ సభ్యత్వాలు చేయించిన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ ఎన్టీఆర్ కు ఉన్నతమైన నివాళి అర్పించారని పేర్కొన్నారు. లోకేష్ సమర్థత కలిగిన నాయకుడని రికార్డు స్థాయిలో కోటికి పైగా సభ్యత్వాలు చేయించడం ద్వారా నిరూపించుకున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కొనియాడారు. ఎన్టీఆర్ చూపిన బాటలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మనవడు నారా లోకేష్ నడుస్తున్నారని చెప్పారు. పేదల జీవన ప్రమాణాలు పెరిగేందుకు,వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను దేశంలో ఎంతోమంది నాయకులు కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. పేదలకు పెన్షన్లు, కిలో రూ. 2 కే బియ్యం, పక్కా గృహాలు తదితర సంక్షేమపథకాలకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రిగా కలకాలం గుర్తుండిపోతారని చెప్పారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. వైసీపీ పాలనలో గాడి తప్పిన రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో తిరిగి గాడిన పడుతోందని, కేంద్రం విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11,400 కోట్లు మంజూరు చేసిందని, రైల్వే జోన్, పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం సహకరిస్తోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. కేంద్రసహకారంతో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు వెళుతోందని చెప్పారు. కార్యకర్తలు, నాయకులు, ప్రజల సహకారంతో రాజమండ్రి సిటీ నియోజకవర్గం ఎప్పటికీ టీడీపీ కంచుకోటగానే ఉంటుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ఆర్యాపురం బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు మాట్లాడుతూ టీడీపీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ సొంతమన్నారు. రాజకీయాలలో నైతిక విలువలు పాటిస్తూ, ప్రతి పేదవాడి అభివృద్ధిని ఆకాంక్షించిన రాజకీయ నాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. పేదవాళ్లకు కూడు, గూడు, గుడ్డ నినాదంతో దేశానికి సంక్షేమ పథకాల మార్గదర్శనం చేసిన దార్శనికుడు అని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న అన్న క్యాంటిన్‌లో పేదలకు ఉచితంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా కమిటీల నాయకులు, నగర కమిటీల నాయకులు, మహిళా నాయకురాళ్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్రాంతికి వెళ్లిన వారికి దక్షిణ మధ్య రైల్వే గుడ్‌న్యూస్.. మరిన్ని ప్రత్యేక రైళ్లు, ఈ మార్గాల్లోనే..!



అమరావతి :సంక్రాంతి పండగ రద్దీ నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యం కోసం ఇప్పటికే రైల్వే శాఖ భారీగా స్పెషల్ రైళ్లను నడిపిస్తోంది. అయినప్పటికీ ప్రయాణికుల రద్దీ తగ్గకపోవడంతో అవసరాన్ని బట్టి మరిన్ని సర్వీసులను అందుబాటులోకి తీసుకువస్తోంది. అయితే తాజాగా మరిన్ని స్పెషల్ రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు. మరోవైపు.. ప్రత్యేక రైళ్లకు సంబంధించి రైల్వే అధికారులు సరైన ప్రచారం కల్పించట్లేదని ప్రయాణికుల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సంక్రాంతి పండగ పూర్తి కావడంతో.. హైదరాబాద్ నుంచి సొంతూర్లకు వెళ్లిన జనం తిరిగి పట్నం బాటపడుతున్నారు. దీంతో రైళ్లు, బస్సులు మొత్తం కిక్కిరిసిపోతున్నాయి. రోడ్లు మొత్తం కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకుంటున్నాయి. కార్లు, బస్సులు, ప్రైవేటు వాహనాలతో హైవేలపైనా ప్రయాణాలు నెమ్మదిగా సాగుతున్నాయి. మరోవైపు.. రైళ్ల టికెట్లు ఫుల్ అయిపోయాయి. ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో రైల్వే శాఖ అదనపు సర్వీసులను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఇప్పటికే చాలా రైళ్లను నడిపిస్తుండగా.. తాజాగా మరో 8 ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. శని, ఆది, సోమ (జనవరి 18, 19, 20) తేదీల్లో ఈ ప్రత్యేక రైళ్లు నడుస్తాయని అధికారులు స్పష్టం చేశారు.సంక్రాంతికి వెళ్లిన వారి తిరుగు ప్రయాణం కోసం ఈ 8 ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో సీహెచ్ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శనివారం రోజున (జనవరి 18న) కాకినాడ నుంచి ఒక ప్రత్యేక రైలు చర్లపల్లి స్టేషన్‌కు బయలుదేరనున్నాయి. ఇక అదే రోజు విశాఖపట్నం నుంచి రెండు రైళ్లు చర్లపల్లికి ప్రారంభం కానున్నాయి. ఇక ఆదివారం (జనవరి 19న) నరసాపురం నుంచి ఒకటి.. విశాఖపట్నం నుంచి మరో రైలు చర్లపల్లికి చేరుకోనున్నాయి. ఇక ఆదివారం రోజునే చర్లపల్లి నుంచి విశాఖపట్నంకు ఒక రైలు.. భువనేశ్వర్‌కు మరో ప్రత్యేక రైళ్లు ఉన్నాయి. మరోవైపు.. ఈనెల 20వ తేదీన (సోమవారం) చర్లపల్లి నుంచి విశాఖపట్నంకు ఇంకో ప్రత్యేక రైలు నడపనున్నట్లు సీపీఆర్వో సీహెచ్ శ్రీధర్ వెల్లడించారు.ఇక విశాఖ-చర్లపల్లి -భువనేశ్వర్ రైలు శనివారం సాయంత్రం 7.45 గంటలకు విశాఖలో బయలుదేరి.. ఆదివారం ఉదయం 7 గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. తిరిగి ఆదివారం ఉదయం 9 గంటలకు చర్లపల్లిలో బయలుదేరి.. సాయంత్రం 7.30 గంటలకు విశాఖ చేరుకుంటుంది. అనంతరం 7.50 గంటలకు విశాఖలో బయలుదేరి సోమవారం తెల్లవారుజామున 2.15 గంటలకు భువనేశ్వర్ చేరుతుంది. మరో.. విశాఖ-చర్లపల్లి-విశాఖ రైలు శనివారం సాయంత్రం 6.20 గంటలకు విశాఖలో బయలుదేరి.. ఆదివారం ఉదయం 8 గంటలకు చర్లపల్లికి చేరుతుంది. తిరిగి ఆదివారం ఉదయం 10 గంటలకు చర్లపల్లిలో బయలుదేరి.. రాత్రి 10 గంటలకు విశాఖ చేరుతుంది. ఇంకో విశాఖ-చర్లపల్లి- విశాఖ రైలు.. ఆదివారం సాయంత్రం 6.20 గంటలకు విశాఖలో బయలుదేరి.. సోమవారం ఉదయం 8 గంటలకు చర్లపల్లికి చేరుతుంది. తిరిగి సోమవారం ఉదయం 10 గంటలకు చర్లపల్లిలో బయలుదేరి.. రాత్రి 10 గంటలకు విశాఖ చేరుతుంది.మరోవైపు.. ప్రత్యేక రైళ్లకు సంబంధించిన సమాచారాన్ని ప్రయాణికులకు చేరవేయడంలో రైల్వే అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శుక్రవారం రోజున విశాఖ నుంచి చర్లపల్లికి బయల్దేరిన సికింద్రాబాద్ జనసాధారణ్ రైలు ఖాళీగా దర్శనం ఇవ్వడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఆ ప్రత్యేక రైలు గురించి.. ప్రచారం చేయడంలో రైల్వే శాఖ అధికారులు విఫలం కావడం వల్లే ఇలా జరిగిందని ప్రయాణికులు ఆరోపించారు. ప్రయాణికులు లేక ఆ రైలు.. 15 నిమిషాలు ఆలస్యంగా విశాఖ నుంచి శుక్రవారం ఉదయం 10 గంటలకు బయలుదేరింది. ఓవైపు సంక్రాంతి రద్దీ వేళ ప్రయాణికులు అవస్థలు పడుతుండగా.. రైల్వే అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇలా రైలు ఖాళీగా ప్రయాణించడంపై ప్రయాణికులు మండిపడుతున్నారు.

# వైసీపీలో మరో బిగ్ వికెట్ డౌన్: ఉమ్మడి నెల్లూరు నేత గుడ్‌బై

అమరావతి : ఈ ఏడాది జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. వరుసగా ఆ పార్టీని వీడుతున్నారు నాయకులు. పలు జిల్లాల్లో పార్టీ ఖాళీ అవుతోంది. బడా నాయకులు సైతం గుడ్‌బై చెబుతున్నారు. మాజీ మంత్రులు-ఎంపీలు- ఎమ్మెల్యేలు- ఎమ్మెల్సీలు ఒక్కొక్కరుగా బయటికెళ్తోన్నారు.ఎన్నికల ఫలితాలు వెలువడిన తొలి రోజుల్లోనే మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు పార్టీకి గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. ఆ తరువాత రాజీనామాల పర్వం కొనసాగుతూనే వస్తోంది. మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని, ఎమ్మెల్సీలు పోతుల సునీత, కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ తమ పదవులకు రాజీనామా చేశారు.అంతకుముందు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, మోపిదేవి వెంకటరమణ, ఆర్ కృష్ణయ్య వైసీపీని వీడారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వైఎస్ఆర్సీపీకి పెద్ద దిక్కుగా ఉంటూ వచ్చిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన మాజీ విప్ సామినేని ఉదయభాను, గుంటూరు జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే కిలారి



వెంకట రోశయ్య.. భారీ షాక్ ఇచ్చారు.ఈ మధ్యే- మాజీ అవంతి శ్రీనివాస్, భీమవరానికి చెందిన మాజీ శాసన సభ్యుడు గ్రంథి శ్రీనివాస్ కూడా అదే బాట పట్టారు. వీరిద్దరు కూడా తెలుగుదేశం పార్టీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకుంటోన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొంటారని తెలుస్తోంది. అడారి ఆనంద్ కుమార్, రాయలసీమకు చెందిన రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఇంతియాజ్ పార్టీకి గుడ్‌బై చెప్పారు.ఇప్పుడు తాజాగా పార్టీ అధికార ప్రతినిధి కే రవిచంద్రా రెడ్డి గుడ్ బై చెప్పారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు ఆయన సొంత నియోజకవర్గం. పార్టీ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. మంచి వక్తగా పేరుంది. తరచూ మీడియా డిబేట్లల్లో పాల్గొంటుంటారు. పార్టీ గళాన్ని సమర్థవంతంగా వినిపిస్తోంటారు. అంశాలవారీగా రాజకీయ ప్రత్యర్థుల ఆరోపణలను తిప్పికొడుతుంటారు.వైఎస్ఆర్సీపీ హయాంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా వ్యవహరించారు. కొద్దిసేపటి కిందటే తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పంపించారు. ప్రాథమిక సభ్యత్వానికి, అధికార ప్రతినిధి హోదాకూ రాజీనామా చేసినట్లు వెల్లడించారు.

# పందెంలో చచ్చిన కోడిపుంజుకు వేలం.. ఎంత ధర పలికిందో తెలిస్తే బిత్తరపోతారు



ఇప్పుడు రికార్డు ధర పలకడం సంచలనంగా మారింది.. పందెంలో ఓడిపోయిన పుంజుకు వేలం వేస్తే ఒక వ్యక్తి దాన్ని అక్షరాలా రూ. 1 లక్షా 11 వేల 111 కు కొనుగోలు చేశాడు. అంత ప్రత్యేకత ఆ పుంజులో ఏముందంటే.. అది "కోజా" పుంజు కావడమే..సాధారణంగా వినాయక చవితి, దేవి నవరాత్రులు లేదా ఇతర పర్వ దినాల్లో లడ్డూ వేలం పాట నిర్వహిస్తారు. దైవ కార్యక్రమంలో భాగంగా సాగే ఈ ప్రక్రియ లో వేలం పాటలో లడ్డూ కొన్న వ్యక్తి దాన్ని తన బంధువులు, కుటుంబ సభ్యులకు పంచి పెడతారు. అలాంటి ఒక వేలం పాట ఏలూరులో జరిగింది.

అమరావతి : పందెంలో ఓడి పోయిన కోడి ఏమవుతుంది..? చనిపోతుంది.. లేదా.. తీవ్రగాయాల పాలై చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుంది.. చనిపోయే అవకాశమే ఎక్కువగా ఉంటుంది. అయితే.. అలా చనిపోయిన కోడి పుంజు మాంసం ఖరీదు ఎంత ఉంటుంది.. అటు ఇటుగా గరిష్ఠంగా కే.జీకి వెయ్యి రూపాయల నుంచి రెండు మూడు వేల వరకు ఇవ్వవచ్చు.. ఎందుకంటే అంత ధర పెడితే.. మార్కెట్లో మటనే దొరకుతుంది.. అయితే చనిపోయిన పందెం కోడి కూడా అయితే అది లడ్డూ వేలం కాదు. చనిపోయిన కోడి పుంజు వేలం.. సంక్రాంతి సమయంలో గోదావరి జిల్లాల్లో కోడి పందాలు జోరుగా సాగుతాయి. బరిలో పోరాడిన పుంజుల్లో ఏదో ఒకటి గెలుస్తుంది. మరొకటి పోరాడి ఓడిపోతుంది. అలా ఓడి పోయి చనిపోయిన పుంజు వీరమరణం పొందినట్లు పందెం రాయుళ్లు భావిస్తారు. ఇక పందెం డబ్బుతో పాటు చనిపోయిన పుంజు సైతం గెలిచిన వారి సొంతం అవుతుంది.అయితే.. పందాలకు ముందు ఐదు నెలల పాటు పుంజులకు మంచి బలవర్ధకమైన ఆహారం పెడతారు. బాదం, జీడిపప్పులతో పాటు ఎగ్ , చికెన్, మటన్ కీమా తినిపిస్తారు. దీంతో ఇలా కోడిపుంజు బలిష్టంగా తయారవుతుంది. అయితే పోరాటంలో చనిపోయిన తర్వాత అదే కోడిని కోజాగా పిలుస్తారు. ఇలాంటి కోజా మాంసం ఎవ్వరికీ పందెం రాయుళ్లు ఇవ్వరు. అధికారులు, ప్రజాప్రతినిధులు లేదా తమ బంధువులు, కుటుంబ సభ్యులకు మాత్రమే పంచుకుంటుంటారు. ఈ కోజా మాంసం రుచి సాధారణ కోడి మాంసం కంటే బాగుంటుంది అని చెబుతారు. ఈక్రమంలో వర్షాకాలంలో గోదావరిలో దొరికే పులుసల కోసం పుస్తెలమ్మి అయినా కొనాలనే నానుడి తరహాలో సంక్రాంతి సమయంలో కోజా మాంసం తినటం సైతం ప్రతిష్టగా మారింది.ఈ క్రమంలో ఏలూరు యన్ఆర్ పేటకు చెందిన రాజేంద్ర, ఆహ్లాద్, రాజవంశీలు కోడిపుంజులు పెంచుతారు. అయితే వారి కోడి పందెంలో ఓడిపోయింది. వాస్తవంగా ఆ పుంజు గెలిచిన వారికి సొంతం కావాలి. కాని దాన్ని వారికి మళ్లీ డబ్బు చెల్లించి వెనక్కు తీసుకున్నాడు వంశీ.. బరిలో తన పుంజు బలంగా పోటీ పడిందని.. దాని గొప్పతనం అందరికీ తెలిసే విధంగా చేయాలని కోజా (చనిపోయిన కోడి)ని వేలం పాటకు పెట్టారు. ఈ పాటలో ఏలూరు రూరల్ మండలం జాలిపూడికి చెందిన మాగంటి నవీన్ చంద్రబోస్ దాన్ని లక్షా 11 వేల నూట పదకొండు రూపాయలకు కొనుగోలు చేశారు.ఇది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.. ఆయ్.. గోదావరి వాళ్లంటే మామూలు మాటలు కాదు. పులసైనా, కోజా మాంసమైనా మనసు పడ్డారంటే ఎంత కైనా తెగించేస్తారు. అంతేగా.. అంతేగా.. మరి.. అంటూ చర్చించుకుంటున్నారు.

# బీజేపీ ఆపరేషన్ ఏపీ - కొత్త అధ్యక్షుడు, మెగా స్కెచ్..!

అమరావతి : ఏపీలో రాజకీయ సమీకరణాలు మారుతు న్నాయి. కూటమిలోని మూడు పార్టీలు సొంతగా బలం పెంచు కునే వ్యూహాలు అమలు చేస్తున్నాయి. గతం కంటే భిన్నంగా మోదీ ప్రభుత్వం ఏపీ కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్రంలో సొంతంగా ఎదిగేలా ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా పార్టీ పరంగా ప్రక్షాళన మొదలు పెట్టింది. పార్టీకి కొత్త అధ్యక్షుడి నియామకం పైన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఏపీ పై స్పెషల్ ఫోకస్ పెట్టిన కేంద్ర నాయకత్వం.. పార్టీ ఎదుగుదలకు కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది.

**ఏపీ పై ఫోకస్** : ఏపీలో బీజేపీ సొంతంగా బలం పెంచుకోవటం కోసం కసరత్తు చేస్తోంది. ఇందు కోసం కీలక నిర్ణయా ల దిశగా అడుగులు వేస్తోంది. ఏపీలో కూటమి ప్రభుత్వం లో బీజేపీ భాగస్వామిగా ఉంది. కూటమి లో ఉంటూనే పార్టీ ఎదిగేందుకు ఇదే సరైన సమయంగా బీజేపీ నాయకత్వం భావిస్తోంది. కేంద్రం నుంచి ఏపీకి వరుసగా అందుతున్న సాయం.. నిర్ణయాలు ప్రజల్లో సానుకూలత పెంచుతున్న ఈ సమయంలోనే పార్టీ బలోపేతం దిశగా వ్యూహాలు సిద్ధం చేస్తోంది. ఇందు కోసం ఏపీ నేతలతో పార్లమెంట్ సమావేశాల సమయంలో ప్రత్యేకంగా అమిత్ షా భేటీ కానున్నారు. ఆ సమయంలో పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేస్తారని సమాచారం.




**బీజేపీ మెగా స్కెచ్** : ఏపీలో బీజేపీ బలోపేతానికి ముందుగా సామాజిక సమీకరణాలు.. కలిసి వచ్చే అంశాల పైన పార్టీ నాయకత్వం ఫోకస్ చేసింది. ఇప్పటికే మెగా ఫ్యామిలీ తో బీజేపీ నాయకత్వం సన్నిహిత సంబంధా లు కోరుకుంటోంది. పవన్ తో రాజకీయ మైత్రితో పాటుగా చిరంజీవి కలిసి వస్తే కీలక బాధ్యతలు అప్పగించేందుకు సిద్దమైనట్లు తెలుస్తోంది. పవన్ సైతం ప్రధాని మోదీ పైన ప్రతీ సందర్భంలో నూ తన అభిమానం చాటుకుంటున్నారు. అదే విధంగా మోదీ సైతం పవన్ సమర్థతను ప్రశంసిస్తు న్నారు. ఈ సమయంలోనే పార్టీకి కొత్త అధ్యక్షుడి నియామకం పైన కసరత్తు చేస్తోంది. కాపు లేదా బీసీ వర్గాలకు రాష్ట్ర పార్టీ నాయకత్వం అప్పగించాలని భావిస్తోంది. ఈ మేరకు ముఖ్య నేతల అభిప్రాయాలు సేకరిస్తోంది.

**కొత్త అధ్యక్షుడు** : ఏపీకి కేంద్రం నుంచి అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్ కు అనుకూలంగా ఆర్థిక ప్యాకేజీ లు ప్రకటించారు. దీంతో, బీజేపీ పైన గతం కంటే రాష్ట్ర ప్రజల్లో సానుకూలత పెరిగిందనేది ఆ పార్టీ నేతల అంచనా. ఈ సమయంలోనే జేపీ అధ్యక్షురాలిగా ఉన్న పురంధేశ్వరిని తప్పించి కొత్త వారికి ఛాన్స్ ఇవ్వాలని డిసైడ్ అయినట్లు సమాచారం. మాధవ్, కిరణ్ కుమార్ రెడ్డి, రామచంద్రా రెడ్డి పేర్లు ప్రధానంగా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. రానున్న రోజుల్లోనూ ఏపీకి అనుకూలంగా మరిన్ని సానుకూల నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని చెబుతున్నారు. దీంతో, ఫిబ్రవరి తొలి వారంలో ఏపీ బీజేపీలో కీలక పరిణామాలు చోటు చేసుకునే ఛాన్స్ ఉందనే సమాచారంతో పార్టీ నేతల్లో ఆసక్తి నెలకొంది.

# Reverse brain drain: A game-changer for growth

By harnessing the knowledge, networks and expertise of these returnees, India is laying the foundation for a resilient and competitive economyIndia has witnessed a mass exodus of talent for decades, as highly skilled professionals and students left the country in search of better opportunities abroad. This phenomenon, known as 'brain drain', has historically deprived the country of its brightest minds. However, the tide is reversing, with individuals returning to their home country, as seen in the recent past. With acquired skills and rich experience, the 'reverse brain drain' is increasingly becoming a powerful force in India's economic growth and development. This comes against the backdrop of India's fast-paced economic growth, combined with government initiatives and an evolving entrepreneurial ecosystem that has made the country an attractive destination for global talent, including those who once left its shores. This shift is not about just people coming back; it's about knowledge transfer, innovation, and global networks essential to building a competitive and resilient economy.

## Economic and Entrepreneurial Opportunities Driving Return

In most cases, what has caused this reverse brain drain is the prospect of available opportunities in India. The growth pattern of India as a country with an upward economic trajectory brings with it demand for science, technology, and innovation skills from professionals in their fields.Returnees easily get absorbed in suitable roles since their international experience puts them on top of the sought-after candidates at startups, large multinational companies, and research centres. Government initiatives like Make in India, Startup India, and Atmanirbhar Bharat have further made India more attractive. These initiatives encourage entrepreneurship, self-reliance, and innovation by offering financial incentives, regulatory support, and access to infrastructure. Thus, many Indian professionals who had earlier worked in global hubs such as Silicon Valley are returning to start their startups or take up leadership roles in Indian enterprises.For example, several Indian entrepreneurs who have returned from the United States or the United Kingdom are



at the helm of billion-dollar startups in India today.They cut across fintech, e-commerce, health tech, and renewable energy among other sectors that create jobs and spur economic growth. Their global networks and access to venture capital give them a competitive edge that will allow them to scale their businesses quickly and effectively.

## The Role of Overseas Education in Shaping Talent

Education in foreign lands serves as the core of the reverse brain drain. In 2024, more than 13.35 lakh students from India pursued education abroad, of which the USA, Canada, the UK, Australia, and Germany were among the top destinations. In general, courses in engineering, business management, medicine, and technology attract Indian students with promising career avenues.This international education equips students with advanced knowledge, technical skills, and a global perspective. Many also gain valuable work experience abroad before deciding to return to India.A key facilitator in this journey has been the rise of AI-powered consultancy platforms that streamline the process of studying abroad. These platforms help students identify the best courses, universities, and countries based on their aspirations and career goals.They also help with visa processes, and education loans, and even offer post-admission help, so everything goes off smoothly.These consultancies not only empower students in terms of succeeding abroad but also lay the groundwork for their potential contributions upon returning to India while bridging the gap between students and global education systems.

## Benefits of Reverse Brain Drain for India

The reverse brain drain is an economy-changing force for India, bringing skilled professionals back to drive progress across sectors. In the case of technology, returnees provide cutting-edge expertise in areas like artificial intelligence, biotechnology, and clean energy, which ensure that India is not left behind globally.The knowledge that these returnees provide creates technological advances that benefit both industries and society. Entreprene urship and innovation also pick up pace as returnees start new ventures, create jobs, and develop innovative products and services that address local and global challenges. This not only increases employment but also makes India a creative solutions hub.Furthermore, these professionals enhance scientific collaboration by connecting Indian institutions with international research networks, thereby facilitating the exchange of ideas and resources in areas such as healthcare and renewable energy.The economic impact is equally strong as the reverse brain drain strengthens productivity, draws in foreign investment, and propels GDP growth.

## Key Challenges and the Way Forward

Although reverse brain drain promises to boost Indian growth immensely, bureaucratic red tape, infrastructural inadequacies, and differing work environments in India versus the developed world will still prevent most professionals from coming back. This will only come true when registration procedures, tax regimes, and the regime for intellectual property become more simplified, paving the way for returnees to establish enterprises or meaningfully contribute to organizations.To tap into returning talent effectively, India must improve its infrastructure: world-class research facilities, modern educational institutions, and strong health care. More competitive incentives to attract international talent include tax breaks, grants for research, and easier access to funding. Only then will the reverse brain drain convert into practical input toward the nation's economic growth and innovation.

## Government Initiatives and Policy Support

The Indian government has been proactively capitalising on reverse brain drain. By setting up innovation hubs, funding startup companies, and collaborating with world-class research institutes, the country is attracting much-needed talent as well as fostering innovation. Many countries have implemented policies and incentives to encourage skilled professionals to return to their home countries. For example, Taiwan created the Hsinchu Science Park and offered tax cuts to encourage the development of high-tech industries. Such policies not only encourage the return of skilled professionals but also provide them with a platform to flourish.

## The Global Context and Its Implications

Interestingly, reverse brain drain is not an Indian phenomenon alone. Developed countries like the United States and the United Kingdom are losing talent due to restrictive immigration policies and limited opportunities for career advancement. For example, America's flawed immigration policies have inadvertently driven away skilled professionals who are now contributing to India's growth.This shift points to a wider paradigm wherein developing countries are transformational centres of innovation and economic activity. It could also help India emerge as a global leader in sectors ranging from technology to healthcare.

## A Bright Future for Reverse Brain Drain

The reverse brain drain represents a new paradigm in India's journey to become a global economic superpower. In this new scenario, talent can be an asset to the country by nurturing innovation and fostering collaboration. With government support, private sector participation, and an emphasis on developing world-class infrastructure, the country is poised to turn reverse brain drain into a sustained growth driver.In doing so, this movement is not only for India but reshapes the global talent landscape with a new reality of importance- inclusive and dynamic economies in a more integrated and interconnected world.

# Our Actions Shape Our Lives

Karmaphalas—the results of our actions—are an undeniable force shaping our lives We all should know about karmaphalas. These are the results of both good and bad karma (acts) done by us in the past with our minds, words and bodies. I have mentioned minds separately from bodies because karmas done by the mind are subtle. And they can be quite lethal. What is a mental disease? You have guessed right; it is caused by our minds.Similarly, words are no less dangerous. Yes, words can be very deadly, as experienced by all of us, when we choose to speak foolishly. And these bad karmaphalas can manifest at any age but they hurt the most in old age when we are weak and not left with many options.This is when a person laments about his bad luck and there are not many sympathisers. Aren't we written off as we age? This article describes what we can do about it. We are not so helpless after all. The first step is to stop doing all bad acts right from this moment. And we know what these are. Goodness has



to increase in us by doing all acts of goodness.We must speak pleasantly; we should see goodness programmes; we should stick to foods in goodness; and so on. What this will do is protect us from the ill effects of our present acts, to begin with. Controller mental must be curbed; one must become realistic because there is only one controller and that is God. If it wasn't so we will obtain whatever we desire, which hardly even happens. The ego must be curbed because there is only one superior entity, which is God.

All our lives we try to prove our superiority and what happens? We become very unpopular with others, especially with our family members, whom we desperately need in our old age. Spiritual practices must be started in the right earnest. They will make a lot of sense if we realise that we are souls, parts of God.
Shouldn't parts be dependent on the whole? Should we not be respectful towards God, just like a son is supposed to be towards his father? Don't we thank others when they do us some favour? God is forever doing us many favours. To begin with, He has provided all essentials free like the light of the sun, water, air containing oxygen, etc. God has to help ultimately because fate cannot be changed by anyone else. He also doesn't, but helps to deal with bad karmaphalas; we won't end up badly. (9.31) This is a very big 'kripa' but more important is His mercy in protecting us from our good karmaphalas, when we are most likely to hurt ourselves badly. Because it is hard to tolerate good times. And God and only God can help in improving our nature, which is also part of our fate.Doesn't our nature let us down time and again? We see people destroying themselves by angry acts, lusty behaviour, envious attitudes, etc. God protects us from foolish acts, if we remain in His shelter.I am very scared about the prospect of ill fate in my old age when I am already weak. God has to protect me.I am not taking any chances; I have taken God's shelter. Only God is the one who can help, being the owner and controller. God can intervene and God does for His devotees. (The Bhagavad-Geeta 18.58) Wouldn't this make us peaceful? It has made me gradually as my connection with God is getting strengthened by my spiritual practices. Please don't take chances.

# A spectacle of faith, unity and cosmic significance


The Kumbh Mela highlights the blend of tradition and modernity. It links cosmic phenomena with earthly rituals while fostering community feeling The grand Maha Kumbh Mela, one of the most magnificent spiritual gatherings in the world, is here. The Uttar Pradesh government has meticulously prepared to host this sacred festival – happening once every 12 years – with Prime Minister Narendra Modi personally monitoring the developments. Began on January 13, 2025, the Maha Kumbh is anticipated to draw an awe-inspiring congregation of over 45 crores – a footfall of around 450 million pilgrims, saints, ascetics and tourists – devotees.At the heart of this divine celebration, is the (coming together) 'Sangam' – the sacred confluence of the Ganga, Yamuna, and the mystical Saraswati rivers. Millions of devotees will come together to take a holy dip, seeking spiritual cleansing and blessings. The Maha Kumbh is a timeless testament to faith, unity, and the eternal connection between humanity and the divine, that owes its origins to mythology and history. Devotees believe that a dip during the auspicious planetary alignments cleanses sins and paves the way for Moksha (liberation). Swami Sivananda, the Yoga Guru, and a proponent of Vedanta, rightly pointed out that "The holy dip at the Kumbh Mela is not just a ritual; it is a profound surrender to the divine." Mythologically connected, the legend of 'Samudra Manthan', or the Churning of the Ocean, is the cornerstone of its mythological significance. According to ancient scriptures,



gods and demons churned the ocean to obtain the nectar of immortality (Amrit).As the Gods carried away the nectar, a few drops fell at four locations – Haridwar, Prayagraj, Nashik and Ujjain – and these places became sacred. Thus began the tradition of the Kumbh Mela. Scholar Diana Eck, professor of Comparative Religion and Indian Studies at Harvard University notes that "The Kumbh Mela reflects the Indian ethos of integrating mythology with geography, turning the mundane into the sacred."References to Kumbha appear in Vedic texts like the Rigveda, Yajurveda, Samaveda, and Atharvaveda. It is also linked to the zodiac sign Aquarius, an astrological interpretation influenced by Greek ideas in the late 1st millennium CE. 'Mela' means "assembly" or "gathering" and signifies fairs or communal celebrations, as found in ancient Hindu texts.Together, Kumbha Mela refers to a "gathering centered around water or the nectar of immortality." Historically, the first recorded mention of the Kumbh Mela can be traced back to the writings of the Chinese traveller Hiuen Tsang in the 7th century CE. Hiuen Tsang documented several key events during Harsha's (Harshavardhana ruled over much of northern India from 606 to 647 AD and his reign is regarded as one of relative peace and prosperity) reign. Tsang also documented the Kumbh Mela festival in Prayag which Harsha attended.Over centuries, the festival evolved from a modest gathering of ascetics to a colossal event that attracts millions. The historical transformation of the Kumbh Mela underscores its resilience and adaptability, blending spiritual fervour with societal changes. A defining feature of the Kumbh Mela is the presence of saints, seers, and spiritual leaders who guide the masses. Various 'Akharas' (monastic orders) play a pivotal role in preserving and propagating Sanatan Dharma. The ascetics, often clad in saffron robes or ash, symbolise the renunciation of worldly desires. The ritual bath in the rivers further holds deep symbolic meaning. It signifies the washing away of one's ego and sins, allowing a fresh spiritual beginning. Historian William Dalrymple observes, "The saints at the Kumbh Mela are the custodians of India's timeless spiritual heritage." The Kumbh Mela beautifully embodies the fusion of religion and science. Its timing, rooted in precise astronomical calculations, reflects the profound significance of Hindu cosmology. When Jupiter enters Aquarius and the Sun moves into Aries, planetary alignments create an auspicious period for spiritual connection.This sacred festival links cosmic phenomena with earthly rituals, highlighting the deep interconnection between the universe and human spirituality. Aryabhata's pioneering work in celestial phenomena, including planetary motion and eclipses, continues to influence the Kumbh's timing.The Kumbh Mela is also a melting pot of cultures, philosophies, and humanity. Participants range from reclusive ascetics to common people and even international visitors. This diversity underscores the universality of the quest for spiritual enlightenment. Sociologist Sudhir Kakar once wrote that the "Kumbh Mela is not merely a religious event but a grand celebration of human interconnectedness." The exchange of ideas, rituals, and philosophies at the Mela fosters a unique sense of global unity.Hosting millions of pilgrims at the Kumbh Mela demands meticulous planning, leveraging cutting-edge technologies like AI-powered crowd management systems, drone surveillance for security, and mobile health clinics to handle medical emergencies. Mobile apps and live-streaming services ensured smooth communication and global accessibility for devotees. The 2025 Kumbh will span an expanded area of 800 hectares, featuring 1.8 lakh tents and 101 smart parking facilities for five lakh vehicles daily. Despite the challenges, the event seamlessly blends tradition and modernity.

రాయల్ జర్నలిజం
దినపత్రిక
ROYAL JOURNALISM







## రంజీలో కోహ్లీ, కేఎల్ రాహుల్ ఆడతారా? - ఇదే ఫైనల్ డెసిషన్, సమాధానం దొరికేసిందోచ్!!



మరి కొద్ది రోజులలో ప్రారంభమయ్యే రంజీ ట్రోఫీలో టీమిండియా స్టార్ బ్యాటర్ కోహ్లీ ఆడతాడా? లేదా? అనే ప్రశ్నలకు సమాధానం దొరికింది. ప్రస్తుతం అతడు మెడ నొప్పితో బాధపడుతోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అతడు రంజీ బరిలోకి దిగుతాడా లేదా అనే విషయమై తీవ్ర చర్చ నడుస్తోంది. ఈ క్రమంలోనే విరాట్ రంజీ బరిలోకి దిగే విషయమై ఓ క్లారిటీ వచ్చేసింది.

**నో కోహ్లీ :** తాను రంజీ మ్యాచ్ ఆడలేనని బీసీసీఐకి విరాట్ కోహ్లీ తాజాగా సమాచారం ఇచ్చేసినట్లు తెలిసింది. ఇక ఇదే ఫైనల్ అని సమాచారం అందింది. ఆస్ట్రేలియా పర్యటనలో ఆఖరి టెస్టు సందర్భంలోనే కోహ్లీకి మెడ పట్టేసిందట. దానికి ఇంజెక్షన్లు కూడా అతడు వాడుతున్నట్లు క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. ఇంగ్లాండ్ తో జరగబోయే వన్డే సిరీస్‌తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ కోసం విరాట్ కు రెస్ట్ ఇవ్వాలనే ఉద్దేశంలో బీసీసీఐ ఉందట. ఇక కెప్టెన్ రోహిత్ శర్మ రంజీ ఆడటంపై ఇంకా స్పష్టత రాలేదు.రంజీ మ్యాచ్‌లలో కేఎల్ రాహుల్ ఆడతాడని ఆ మధ్య ప్రచారం సాగింది. కర్ణాటక జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడని క్రికెట్ వర్గాలు అన్నాయి. కానీ ఇప్పుడు అతడినీ గాయం వెంటాడుతోందని తెలిసింది. మోచేతి వద్ద నొప్పి ఉన్నందున్న తాను అందుబాటులో ఉండనని బీసీసీఐకి రాహుల్ చెప్పినట్లు సమాచారం అందింది. దీంతో పంజాబ్‌తో జరగబోయే మ్యాచ్‌కు రాహుల్ ను కర్ణాటక పక్కన పెట్టిందట.ఇకపోతే శుభ్‌మన్ గిల్.. పంజాబ్ జట్టుతో రంజీ బరిలోకి దిగబోతున్నాడు. రవీంద్ర జడేజా కూడా సౌరాష్ట్ర తరఫున ఆడనున్నాడు. రిషభ్ పంత్ దిల్లీ జట్టుకు ప్రాతనిధ్యం వహిస్తున్నాడు. కాగా, జనవరి 23 నుంచి రంజీ ట్రోఫీ గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు ఆరంభం కానున్నాయి. చూడాలి మరి వీరందరూ రంజీలో ఎలాంటి ప్రదర్శన చేస్తారో..

## స్టార్ ప్లేయర్ కు జాక్‌పాట్!.. 10ఏళ్ల పాటు వారానికి రూ.5 కోట్లు!



ఓ స్టార్ ఫుట్‌బాల్ ప్లేయర్ రికార్డ్ బ్రేకింగ్ డీల్ తో క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాడు. తాజా అగ్రిమెంట్ తో అతడు ఊహకందని రీతిలో మరో పదేళ్ల పాటు వారానికి రూ. 5 కోట్ల చొప్పున ఆర్జించనున్నాడు. ఇంతకీ అతడెవరంటే?నార్వే ఫుట్‌బాల్ స్టార్ ఎర్లింగ్ హాలాండ్ గురించి ఫుట్‌బాల్ లవర్స్ కు తెలిసే ఉంటుంది. 2000 సంవత్సరంలో జన్మించిన ఎర్లింగ్ హాలాండ్.. నార్వే జాతీయ జట్టు తరఫున ఆడుతోన్న సంగతి తెలిసిందే. అతడు ఇంగ్లాండ్ లో జరిగే ప్రీమియర్ లీగ్‌లోనూ ఆడుతున్నాడు. ఈ లీగ్ అరంగేట్రంలోనే పలు రికార్డులను బ్రేక్ చేసిన హాలాండ్.. తొలి సీజన్‌లోనే 36 గోల్స్‌తో అద్భుత ప్రదర్శన చేశాడు. అనంతరం గత సీజన్‌లో మాంచెస్టర్ తరఫున 27 గోల్స్ బాదిన ఈ స్ట్రైకర్.. రెండు సార్లు గోల్డెన్ బూట్ ను సాధించాడు. అయితే ఈ సారి మాత్రం 16 గోల్స్‌తోనే సరిపెట్టుకున్నాడు. కానీ అతడి క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు.అయితే గతంలో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం.. మాంచెస్టర్ సిటీ ఫుట్‌బాల్ క్లబ్‌తో ఎర్లింగ్ హాలాండ్ మరో రెండేళ్లు మాత్రమే కొనసాగాల్సి ఉంది. కానీ తాజాగా ఈ కాంట్రాక్ట్ ను పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది మాంచెస్టర్ సిటీ. మరో తొమ్మిదిన్నరేళ్ల పాటు హాలాండ్‌ను కొనసాగించనున్నట్లు వెల్లడించింది. అంటే ఈ తాజా ఒప్పందం ప్రకారం ఎర్లిండ్ హాలాండ్.. మాంచెస్టర్ సిటీ ఫుట్‌బాల్ క్లబ్‌తో 2034 వరకు కొనసాగనున్నాడు.ప్రీమియర్ లీగ్ చరిత్రలోనే ఈ కాంట్రాక్ట్ సుదీర్ఘ కాలం పాటు సాగే ఒప్పందని ఫుట్ బాల్ వర్గాలు తెలిపాయి. ఈ కాంట్రాక్ట్ ద్వారా హాలాండ్ వారానికి ఐదు లక్షల పౌండ్లు(భారత కరెన్సీలో దాదాపు ఐదున్నర కోట్లకు పైగా) అందుకోనున్నట్లు పేర్కొన్నాయి. దీంతో ఈ లీగ్ హిస్టరీలోనే ఇంత పెద్ద మొత్తంలో అందుకుంటున్న తొలి ఆటగాడిగా హాలాండ్ నిలిచాడు.తన కాంట్రాక్ట్ పొడిగించడంపై హాలాండ్ మాట్లాడుతూ "నేను ఎంతో సంతోషంగా, గర్వంగా ఉన్నాను. మాంచెస్టర్ సిటీ క్లబ్‌తో సుదీర్ఘ కాలం పాటు కొనసాగేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఇక ఆటపై నేను మరింత ఎక్కువ దృష్టి సాధించగలను. ఒకే జట్టుతో కలిసి ఎక్కువ కాలం ప్రయాణించడం ద్వారా సానుకూల ఫలితాలు వస్తాయి." అని పేర్కొన్నాడు.

# క్వీన్ కంగన చారిత్రక తప్పిదం!




దీపిక పదుకొనే ప్రధాన పాత్రలో సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కించిన 'పద్మావత్ 3డి' సంచలన విజయం సాధించి బాక్సాఫీస్ వద్ద దాదాపు 500 కోట్లు వసూలు చేసిన మహిళా ప్రధాన చిత్రంగా రికార్డులకెక్కింది. ఈ సినిమాలో రాణి పాత్రలో దీపిక పదుకొనే నటనకు గొప్ప ప్రశంసలు కురిసాయి.అయితే ఈ చిత్రంలో తొలిగా దీపిక బదులుగా కంగనకు పద్మావత్ గా నటించే అవకాశం లభించింది. సంజయ్ లీలా భన్సాలీ కంగనను ఈ పాత్ర కోసం సంప్రదించగా, క్రియేటివ్ డిఫరెన్సెస్ తో అవకాశాన్ని కాలదన్నుకుంది. భన్సాలీ తనకు పాత్రను వివరించినప్పుడు పద్మావతి పాత్రకు అంతగా ప్రాధాన్యత లేదని భావించినందున కంగన నిర్ద్వంద్వంగా తిరస్కరించానని తెలిపింది. రాణి పద్మావతి పాత్ర సినిమా అంతటా ప్రిపరేషన్ తోనే ఉంటుందని, దర్శకుడు చెప్పినప్పుడే ఆ విషయం అర్థమైపోయిందని కంగన అన్నారు.ఇటీవల విడుదలైన కంగన 'ఎమర్జెన్సీ'కి మిశ్రమ స్పందనలు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కంగన త్రోబ్యాక్ వీడియో ఒకటి వైరల్ గా మారింది. దీనిలో క్వీన్ మాట్లాడుతూ...'పద్మావత్'లో రాణి పద్మావతి పాత్రను తనకు ఆఫర్ చేశారని కంగనా రనౌత్ వెల్లడించారు. కానీ అది అంత ముఖ్యమైన పాత్ర కాదని భావించి తిరస్కరించారు. ఈ చిత్రంలో రణవీర్ సింగ్, షాహిద్ కపూర్ ప్రధాన పాత్రల్లో నటించారు. సంజయ్ లీలా భన్సాలీ స్వీయదర్శకత్వంలో నిర్మించిన ఈ చిత్రం దీపిక, రణవీర్ ల కెరీర్ ఉత్తమ చిత్రాలలో ఒకటిగా నిలిచింది. రాజ్ పుత్ మహారాణి పాత్రలో దీపికను ఎంతో అందంగా, అద్భుతంగా చూపించారు భన్సాలీ.అయితే కంగనకు భన్సాలీ వివరించిన సీన్ బహుశా కనెక్ట్ కాలేదు. పద్మావత్ ఆఫర్ రాగానే, సర్ నేను స్క్రిప్ట్ చదవగలనా? అని కంగన దర్శకుడు భన్సాలీని ఎదురు ప్రశ్నించింది. కానీ "నేనెప్పుడూ స్క్రిప్ట్ ఇవ్వను" అని చెప్పారట. అయితే హీరోయిన్ పాత్ర ఏమిటి? అని కంగన మళ్లీ ప్రశ్నించారు. దానికి భన్సాలీ ఇచ్చిన జవాబు సంతృప్తి పరచకపోవడంతో కంగన అవకాశాన్ని కాదనుకుంది.నేను సినిమా చూసినప్పుడు, ఆమె (దీపిక) మొత్తం సినిమా అంతటా సిద్ధమవుతోంది. అతడు (భన్సాలీ) చెప్పింది నిజమే. ఆమె మాత్రమే సిద్ధమవుతోంది. కాబట్టి నేను పేర్లు పెట్టాల్సిన అవసరం లేదు! అని కంగన తాజా ఇంటర్వ్యూలో నర్మగర్భంగా వ్యాఖ్యానించింది. కంగన తాజా చిత్రం 'ఎమర్జెన్సీ'లో ఇందిరా గాంధీ పాత్రను పోషించడమే కాకుండా స్వీయదర్శకత్వంలో ఈ చిత్రాన్ని తెరకెక్కించింది. అయితే కంగన నటనకు ప్రశంసలు కురుస్తున్నా బాక్సాఫీస్ వద్ద ఆశించిన వసూళ్లు దక్కడం లేదు. పద్మావత్ చిత్రం తనకు నచ్చినా నచ్చకపోయినా 500 కోట్లు వసూలు చేయడం ఒక సంచలనం. కానీ కంగన ఆ అవకాశాన్ని వదులుకోవడం చారిత్రక తప్పిదమని, ఆ తర్వాత కంగన నటించిన వరుస ఫ్లాపులు వంద శాతం తన ఎంపికలు తప్పు అని నిరూపించాయి.

## డాకు డైరెక్టర్.. దుమ్ములేపే కాంబో..!

వాల్తేరు వీరయ్య తర్వాత రెండేళ్లు టైం తీసుకుని మళ్లీ సంక్రాంతికి బాలకృష్ణతో డాకు మహారాజ్ సినిమా చేశాడు డైరెక్టర్ బాబీ కొల్లి. బాలయ్యతో సంక్రాంతికి వచ్చి మరో సక్సెస్ అందుకున్నాడు ఈ డైరెక్టర్. డాకు మహారాజ్ సినిమా చూసిన నందమూరి ఫ్యాన్స్ అంతా కూడా బాబీ టేకింగ్ గురించి స్పెషల్ గా చెప్పుకుంటున్నారు. కథ కాస్త రెగ్యులర్ గా అనిపించినా కథనం ఇంకా బాబీ యాక్షన్ బ్లాక్స్ ప్లానింగ్ సినిమాపై మంచి పట్టు సాధించేలా చేశాయి. బాలయ్య ఊర మాస్ ఊచకోతని వేరే పంథాలో చూపించారు.అందుకే డైరెక్టర్ గా బాబీకి సూపర్ హిట్ మార్కులు పడ్డాయి. ఐతే డాకు మహారాజ్ తర్వాత బాబీ నెక్స్ట్ సినిమా ఎవరితో చేస్తాడన్నది ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. డాకు మహారాజ్ సినిమా తర్వాత బాబీ లైన్ లో ఇద్దరు స్టార్స్ ఉన్నట్టు తెలుస్తుంది. అందులో అతనికి డైరెక్షన్ ఛాన్స్ ఇచ్చిన మాస్ మహారాజ్ రవితేజ ఒకడు కాగా.. మరొకరు విక్టరీ వెంకటేష్ అని తెలుస్తుంది.రవితేజ తో పవర్ సినిమాతోనే బాబీ డైరెక్టర్ గా మారాడు. అంతకుముందు రైటర్ గా పనిచేసిన అతను డైరెక్టర్ గా పాస్ అయ్యాడు. ఇక అప్పటి నుంచి బాబీ సినిమా అంటే సంథింగ్ స్పెషల్ అనిపించేలా చేశాడు. ఐతే డాకు మహారాజ్ తర్వాత బాబీ వెంకటేష్ తో చేస్తే వారి కాంబోలో రెండో సినిమా అవుతుంది. అదే రవితేజతో చేస్తే మాత్రం 3వ సినిమా అవుతుంది. సో ఈ ఇద్దరితో ఎవరితో సినిమా చేసినా సరే బాబీ మరోసారి బాక్సాఫీస్ షేక్ చేస్తాడని చెప్పొచ్చు.ఆల్రెడీ వెంకటేష్ తో వెంకీ మామ చేసిన బాబీ.. రవితేజతో పవర్, వాల్తేరు వీరయ్య సినిమా చేశాడు. మరి ఈ ఇద్దరి హీరోల్లో బాబీ వెంటనే ఎవరితో సినిమా ఫిక్స్ చేసుకుంటాడు అన్నది చూడాలి. వెంకటేష్ అయితే సంక్రాంతికి వస్తున్నాం హిట్ జోష్ లో ఉన్నాడు. సో ఈ కాంబో సెట్ అయితే మళ్లీ మరో సూపర్ హిట్ లైన్ లో పెట్టే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు. డాకు మహారాజ్ సినిమా తో మరోసారి తన డైరెక్షన్ టాలెంట్ ఏంటో ప్రూవ్ చేసుకున్న బాబీ రాబోతున్న సినిమాలతో మరో క్రేజీ అటెంప్ట్ చేయనున్నాడు.



## బ్లాక్‌లో మెరిసిన ఎన్టీఆర్-నీల్ హీరోయిన్



'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాలో నిఖిల్‌కు జోడీగా నటించిన ముద్దుగుమ్మ రుక్మిణి వసంత్. ఈ మధ్య కాలంలో టాలీవుడ్ లో ఈ అమ్మడికి పెద్ద సినిమాలు ఏమీ పడలేదు. కానీ కన్నడంలో మాత్రం ఈ అమ్మడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా వరుస సినిమాలు చేస్తూ వస్తోంది. ముఖ్యంగా ఈ అమ్మడు చేసిన సప్త సాగరాలు దాటి సినిమా రెండు పార్ట్‌లకు మంచి స్పందన దక్కింది. ఆ సినిమా రెండు భాగాలను తెలుగు ప్రేక్షకులు చూసి ఆదరించారు. అందుకే తెలుగులో ఈ అమ్మడు డైరెక్ట్ సినిమా మళ్లీ ఎప్పుడు చేస్తుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు తెలుగులో ఈ అమ్మడు ఎన్టీఆర్‌కి జోడీగా నటించబోతుంది.సప్త సాగరాలు దాటి సినిమాలో నటనతో మెప్పించిన ఈ అమ్మడు అందంతోనూ ఆకట్టుకుంటూ ఉంది. సింపుల్ అండ్ స్వీట్ లుక్‌లోనే కాకుండా స్కిన్ షోతోనూ ఈ అమ్మడు ఆకట్టుకుంది. పలు సార్లు సోషల్ మీడియా ద్వారా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసిన ఈ అమ్మడు ఈసారి సింపుల్ అండ్ స్వీట్ అనిపించే విధంగా బ్లాక్ ఔట్ ఫిట్‌లో సందడి చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు బ్లాక్ ఔట్ ఫిట్‌లో ఈమె అందానికి ఫిదా అవుతున్నారు. బ్లాక్ డ్రెస్ ఈమెకి బాగా సెట్ అయ్యింది. గతంలో షేర్ చేసిన ఫోటోలతో పోల్చితే ఈ ఫోటోలు మరింత ఆకర్షణీయంగా ఉన్నాయంటున్నారు.ఎన్టీఆర్‌తో ఈమె నటించబోతుంది అంటూ నందమూరి ఫ్యాన్స్ ఈ పోటోలను తెగ షేర్ చేస్తున్నారు. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇటీవలే ఎన్టీఆర్‌తో సినిమాకు సంబంధించిన షూటింగ్ ప్రారంభించాడని, ఈ నెల చివరి వారంలో ఎన్టీఆర్ సైతం షూటింగ్‌లో జాయిన్ కాబోతున్నాడు అంటూ వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. అంతే కాకుండా ఎన్టీఆర్ కి జోడీగా రుక్మిణి వసంత్ నటిస్తున్నట్లుగా వస్తున్న వార్తల విషయంలో ఇప్పటి వరకు అటు నుంచి కానీ, ఇటు నుంచి కానీ ఎలాంటి స్పందన రాలేదు. త్వరలోనే ఆ విషయమై అధికారికంగా ప్రకటన వస్తుందేమో చూడాలి.రుక్మిణి ఆర్మీ స్కూల్‌లో చదువుకుంది. ఎయిర్ ఫోర్స్‌లో ట్రైనింగ్ చేసింది. లండన్‌లోని బ్లూమ్స్‌బరీలోని రాయల్ అకాడమీలో నటనలో పట్టా పొందింది. యాక్టింగ్ విషయంలో విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్న రుక్మిణి వసంత్ కచ్చితంగా ఎన్టీఆర్‌కి జోడీగా నటించడం ద్వారా సినిమాకు ఆకర్షణగా నిలుస్తుందని అంతా భావిస్తున్నారు. వచ్చే ఏడాదిలో ఎన్టీఆర్‌తో కలిసి ఈ అమ్మడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎన్టీఆర్‌తో సినిమా తర్వాత పాన్ ఇండియా స్థాయిలో ఈ అమ్మడు బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM